అర్థంకాని మాడరన్ ఆర్ట్

# చిత్రకళా ప్రదర్శన

## ఆనందించినవారు తక్కువ! అర్థంకాలే దన్నవారెక్కువ!


రోమ్ నగరంలోని వొక చిత్రకారుణ్ణి వొకాయన అడిగాడట-"నీబొమ్మలు ఇంత అందంగా వుంటాయి-మరి నీ సంతానం అంత వికృతంగా వుంటారేం?" దానికి ఆయన చెప్పిన సమాధానం చూడండి:- "సంతానం చీకట్లో సృష్టి-బొమ్మలు వెలుగులో..."

"ఇప్పటి చిత్రకారులు, చిత్రకారిణులు అందంగానే వుంటారు; మరి వీళ్ళు గీచినబొమ్మలు యింత అందవికారంగా గందరగోళంగా యెందువల్ల వుంటాయేమిటి?"- అని మొన్న నెల్లూరులో 'చిత్రకళానికేతన్' వారు ఏర్పాటుచేసిన వర్ణచిత్ర ప్రదర్శనను తిలకిస్తుండిన వొక అజ్ఞాత ప్రేక్షకుడు తనలో గొణుక్కుంటూ వుండినాడు.

దీనికి మన నవీన చిత్రకారులిచ్చే సమాధాన మేమిటోకాని, ఆ ప్రదర్శనలో పెట్టిన చిత్రాలు; మాడరన్ ఆర్ట్ ధోరణులు నెల్లూరు ప్రేక్షకులకు పొత్తిగా అర్థం కాలే దని, ఆనందించలేక పోయారని చెప్ప వల్సి వుంటుంది.

పెన్నానదికీ చిత్రకళకూ చుక్కెదురా ఏమిటి అనిపిస్తుంది. నెల్లూర్లో చెప్పుకో తగిన చిత్రకళాకారు లెవరూ వుద్భవించలే దనడానికి కారణ మింకేమైనా వుందో తెలియదు. కవిత్వ రంగంలో వేదం వెంకట్రాయశాస్త్రి, దువ్వూరు రామిరెడ్డి; నాటక రంగంలో నరే దిగ్గంతులైన నట శిఖామణులే వుండినారు నెల్లూర్లో. మరి లేనిది యీ చిత్రకళారంగంలోనే- టి. వి. ఎస్. శర్మ వంటివారు వొకరిద్దరు మినహా. కావలిలో కొంతకాలంనుండి ప్రఖ్యాత

—కొరవ 10 వ పేజీలో



ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీవారిచే 500 రూపాయల బహుమతిని పొంది; మొన్నటి నెల్లూరు చిత్రకళాప్రదర్శనలో ప్రదర్శితమైన బాతిక్ శైలి చిత్రం-శ్రీమతి ఫరూక్ రెఫీకల్‌గారు గీచిన still life (అచలప్రకృతి) చిత్రం.

ఆమె ఒక ఆఫీసు సూపర్నెండెంటు. ఎప్పుడూ చిరునవ్వుతో చురుగ్గా పని చేస్తుంది. టైపిస్టుగా చేరిన తను, స్వయం కృషివలన ఈ స్థాయికి చేరుకుంది. "నా ఉద్యోగం ఏకాగ్రతతో చేయగలుగుతున్నా నంటే కారణం ఇంట్లో చీకు చింతలు లేకపోవటమే," అని చెప్పిందామె. "నా భర్త, నేను కలిసి సంపాయించటం మూలంగా మా ముగ్గురు పిల్లలకు గొప్ప చదువు చెప్పించటానికి, వారి అవసరాలు తీర్చటానికి వీలుంది. ఆరేళ్లక్రితం మా



మూడో పాప పుట్టగానే, ఇంక పిల్లలు వద్దని మే మిద్దరమూ నిర్ణయించుకున్నాము. నిజంగా నే నెంతో ఆనందంగావున్నాను."

ఆమె ఆనందంగావుంది—

మరి మీరు?



67/185

నెఫ్జా నాటకపోటీల సమీక్ష

# ఎదుగూబొదుగూలేని మన నాటకాలు తీరు!

[నెఫ్జా రెండుముక్కలై, నెఫ్కా-నెఫ్జా లుగా చీలిపోయి వొకటి మద్రాసులోను, ఇంకొకటి మామూలుగానే నెల్లూర్లోను; సంవత్సరానికొకసారి నాటక పోటీలనే పేరుతో నాటికల్ని-నాటకాల్ని వేయించి, సినీనటుల్ని రాయించి; వారంరోజుల పాటు కాలక్షేపాన్ని ప్రసాదిస్తున్నాయి. నెఫ్కా వారి పోటీలు యీ మధ్యన మద్రాసులో జరిగినప్పుడు మా మద్రాసు సినీ విలేకరి పక్షం రోజుల క్రితమే వొక సమీక్ష వ్రాసి వున్నారు.

ఇప్పుడు యీ నెఫ్జా వారి నెల్లూరు పోటీలు- మొన్న 15 తేది నుండి 21 తేది దాకా టౌన్‌హాల్లో జరిగాయి ఎడతెరిపి లేకుండా. ఆంధ్రదేశంలోని అనేక ప్రాంతాల నుండి నాటకాల రాయుళ్ళు వచ్చి పోటీలుపడి నాటకాలు ప్రదర్శించుకున్నారు. ఈపోటీల సందర్భంగా-సినీనటులు జగ్గయ్య రాజనాల, కాంతారావు, రామ్మోహన్, రఘురామిరెడ్డి గారలువచ్చి నాలుగు మాటలు మాట్లాడి సినీ ఫాన్సును తృప్తిపర్చి పోయారు. వస్తారన్న ఆడతార లెవ్వరూ వచ్చినట్లులేదు. ఈ కార్యక్రమాల సంగతటుంచి, వచ్చిన పోటీ నాటకాలమీద శ్రీ గ్రిద్దలూరు గోపాలరావుగారి సమీక్ష యీ దిగువ యిస్తున్నాం.

ఈ నాలుగేళ్ల అనుభవాన్ని పురస్కరించుకుని చెప్పాలంటే- మన తెలుగు దేశపు నాటకరంగం ఏ ఎదుగూ బొదుగూ లేకుండా పడివున్నదం చెప్పవచ్చు. నాటక ప్రదర్శనల్లోను; రచనల్లోను, కడకు యీ పోటీల నిర్వాహణంలోను ఏమీ అభివృద్ధి లేదనేది స్పష్టం. —సం. జ. రై]

'నెఫ్జా' వారి నాటక పరిషత్తుకో 11 నాటకాలు, 17 నాటికలు, 14 ఏక పాత్రాభినయాలు, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలోని ఔత్సాహిక నాటకసమాజాలవారు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలపై ఒక సమీక్ష యీ దిగువ యిస్తున్నాము. ముందుగా నాటకాలసంగతి చూద్దాం.

### పక్షిలేని దిక్కులు

రవీంద్రకళా మందిర్, మనుబోలువారు యీ నాటకం ప్రదర్శించారు. నాటకం ప్రారంభంలో నేపథ్యగానంలో 'షేడో ప్లే' చూపారు. 'షేడో'లో కనుపించవలసిన నీడేగాక ప్రక్కనున్నవారి నీడలుకూడా కనుపించాయి. కొంతజాగ్రత్త తీసుకొని వుంటేబాగుండేది. రవీంద్రపాత్రధరించిన

**శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు**

రాఘవ నటన, వాచకం మాత్రం బాగున్నాయి. మిగతా ఎవ్వరూ సరిలేదు.

### దోపిడి

ఇది రవీంద్ర ఆర్ట్స్ అసోసియేషన్, పార్లపల్లివారి ప్రదర్శన. వీరు పోటీలో నిలిచేందుకు చాలా కృషి చెయ్య వలసివుంది.

### సమాప్తి

కాళిదాస కళారాధన సమితి, కావలివారు ప్రదర్శించారు. ఇతివృత్తం ఏమంత బలమైందికాదు. క్షయరోగిగా ఎల్.వి.కృష్ణారెడ్డి చక్కగానే నటించారు. రంగారావు చక్కని టీనీ చూపారు. వాచకంగూడా మెచ్చుకోదగిందిగావుంది. రాజా పాత్రధారి శ్రీనివాసరావు తన లంగీ ఎలా తొలగిపోతూవుండేదికూడా గమనించలేదు. ఆతను ఒక సన్నివేశంలో కుంకపెంకులను కాలితోతన్నగా, ప్రేక్షకులమీద పడ్డాయి. సుశీల నటించింది; కాని నటనలో కంటిన్యూయిటీ కనుపించ లేదు. ఈమెకు తల దెబ్బ తగిలి రక్తం కోసం వుపయోగించిన స్పాంజి స్టేజిపైన ప్రేక్షకులకు బాగా కనుపించింది. ప్రదర్శన పేలవంగా వుండింది.

### కిర్తిశేషులు

జిల్లా పరిషత్తు ఎంప్లాయిస్

— కొరవ 8 వ పేజీలో

# పల్లెలవార్తావళి

(5 వ పేజీ కొరవ)

[illegible]చే రైతులకు ఏ సంవత్సరానికా సంవత్సరం అనుమతించడంగాక, శాశ్వతమైన అనుమతి యివ్వాలని వగైరా తీర్మానాలు చేశారు.

సమితికి సంబంధించి బి-అల్లూరు స్వాంపు ఏరియా లోని భూములకు ఒక ప్రత్యేక పథకం ద్వారా సాగులోకి తీసుకరావాలని; బుచ్చి సమితి ప్రాంతంలో సాగుకు లాయికీ అయినభూములంతకు నీటిపారుదల సౌకర్యాలు కల్గించాలని; బుచ్చి యిలాకా భూములకు రెండవకారును నీరు యివ్వాలని; ఇందుపూరు చెరువుక్రింద మేనెలలో వేసే శెనగ, దొంగసంబర్లకు రివిన్యూశాఖ వారు విధిస్తున్న పెనల్టీలను నిలుపుదల చేయించాలని; పెన్నేరు ప్రాంత అడవిని రామచంద్రపురంలోని యానాదులకు సాగుకు యిప్పించాలని అభ్యర్థించడం జరిగింది.

పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టరు ఒక క్రొత్త సూచనచేశారు. బుచ్చిసమితి ప్రాంతంలో మల్లె, అరటితోటలు విస్తారంగావున్నాయి కాబట్టి సెంట్లు, అరటి డాయబిప్స్ తయారుచేసే పరిశ్రమలు నెలకొల్పి, ప్రజలకు అదనపు జీవనోపాధి కల్పించడం బాగుంటుదన్నారు. పంచాయతీసమితి ఈ విషయంలో శ్రద్ధవహించడం, ప్రయోగాత్మకంగా ఒకటిస్థాపించి చూడడం మార్గదర్శకంగావుంటుందిగదా!

, , ,

జిల్లా అభివృద్ధి సంఘ సమావేశం కోవూరు సమితిలోకూడా 31 తేది జరిగింది. కలెక్టరుగారే అధ్యక్షత వహించారు, కాననసభ్యుడు శ్రీ వేమారెడ్డి వెంకరెడ్డి. అధికార అనధికార గణం పాల్గొన్నది. కొత్తగదా, చాల వుత్సాహంగా వుండింది.

ఖరీఫ్ పంటల విషయంలో తయారు చేయబడిన క్లాపు ప్రణాళిక ముసాయిదా సమావేశంముందు వుంచబడింది. కోవూరు సమితిలో నీటిపారుదల వసతులు అభివృద్ధి చేస్తే10వేలఎకరాలలో రెండవపంట, 7 వేల ఎకరాలలో ఎడగారు సాగును పెంచుటకు అవకాశమున్నదని, ఆ వసతులు కల్పించుటకు కృషి చేయవలసిందని కలెక్టరు గారిని కోరారు. సముద్రతీర ప్రాంతంలో కూడా నీటివసతి కల్పిస్తే అదనంగా 8 వేల ఎకరములు సాగుకాగలదనికూడా తెలియ చేశారు. ఈ ప్రాంతంలో 700 ఫిల్టర్ పాయింట్లు వేయాలని, అందుకు విద్యుత్ సరఫరా జరగాలని, అంచనాలు సూచించారు. కోవూరు మున్నగు గ్రామాలలో విద్యుత్ సరఫరా యివ్వక 170 ఫిల్టర్ పాయింట్లు దండుగగా పడివున్నాయని తెలిసికొని ఈ విషయంలో సత్వరం చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టరుగారు విద్యుచ్ఛాఖాధికార్లను ఆదేశించారు.

భూమితనఖాబ్యాంకిద్వారా మోటార్లు, భూమి మరమ్మత్తు, వ్యవసాయబావులు వగైరాలకు రూ 5,65000 లు అవసరమని; అభివృద్ధిపథకంక్రిందఎక్కువవంటే విత్తనాలు, మందులు, పరికరాలు వగైరాలకు రూ 1,86,500 లు అవసరమవుతుందనే అంచనాను వెల్లడించారు, వేగూరు చెరువుక్రిందనున్న 800 ఎకరాలకు వెంటనే పట్టాలుయిస్తూ, నీటివసతికల్పించవలసిందిగాకోరారు. బుల్ డోజర్లు, స్ప్రేయర్లు వగైరా వ్యవసాయ పరికరాలు నర్రైస్థితిలోవుంది, రైతుల అవసరాలకు సరఫరాచేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

ధాన్యం లెవీకి సంబంధించి సభ్యులు కలెక్టరుగారికి ప్రత్యేక విజ్ఞప్తిచేశారు. అయా గ్రామాలకు 10 మైళ్ళలోగావున్న మిల్లులకుయిచ్చే వీలుకల్పిస్తూ వుత్తరవుచేయాలని కోరారు. దొంగసంబర్లకు ఎక్కువ ధర యిప్పించవలసిందిగా సమితి అధ్యక్షుడు శ్రీ కోదూరు శ్రీనివాసులురెడ్డిగారు కోరారు.

## సల్లబాడ్జీల నిరసనం

సభలు, సమ్మెలు; ప్రదర్శనలు, నిరసనలు; తీర్మానాలు, వుపన్యాసాలు అంటే ఈ రోజుల్లో మంచినీళ్లమర్యాద! అందులో నల్లగుడ్డలు తగిలించుకోవడంకూడా మన వుద్యోగులకు నిత్య కార్యక్రమం అయి పోయింది. ఇదివరకు దాదాపు పట్టణాలకే పరిమితమై వుండిననల్లబ్యాడ్జీల నిరసనం. వుపాధ్యాయులద్వారా, పల్లెటూళ్ళకుకూడా వ్యాపించింది, మరీ ఇటీవల టీచర్లగోడు గొడవ ఎక్కువైపోయింది.

రాష్ట్ర జె. సి. ఎ. పిలుపుతో వుపాధ్యాయులు జనవరి 24 తేది మరొకసారి నల్లబ్యాడ్జీల ప్రదర్శనం జరిపారు. సభలు జరిపి ఏకపక్ష ఓ. ఎ. నిర్ణయాన్ని నిరసిస్తూ, కేంద్రప్రభుత్వ కరువుభత్యం యివ్వాలని తీర్మానించారు.

బుచ్చిలో శ్రీ బి. రాజగోపాలరావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ ఎం. రాధాకృష్ణయ్య వుపన్యసించగా, శ్రీ జె. రామచంద్రయ్య తీర్మానాలు ప్రవేశ పెట్టారు.

ఉదయగిరి సభకు శ్రీ కె. రామచంద్రయ్య, అధ్యక్షతవహించారు. ఆర్. రామయ్య, బి. కొండాచారిగారలు మాట్లాడారు. ఉలవపాడుతో 28 తేది జరిగిన సభకు శ్రీ ఎస్. బి. సుబ్బారావు అధ్యక్షతవహించారు. బి. బి. శేషయ్య, ఐ. బి. సుబ్బయ్యచౌదరి, డి. రామరెడ్డి, ఎస్. శివప్రసాద్‌గారలు వుపన్యసించారు.

ఇదేవిధంగా జిల్లాలోని పలుప్రాంతాలలో నిరసనసభలు జరిగాయి.

## ఉపాధ్యాయుల జీతాలు

ఉద్యోగుల్లో ఉపాధ్యాయులు అని కొట్టుకున్నా, లబోదిబో అని ఏడ్చినా సమితులలో పనిచేసే ప్రాథమికోపాధ్యాయులకు జీతాలు ముట్టేట్టులేదు. వారి కడుపు చల్లబడేట్టు లేదు. గతవారంలో రాష్ట్ర విద్యాశాఖాధికారి శ్రీ ఎల్. బుల్లయ్యగారు నెల్లూరుకు వచ్చి, ఈ విషయమై చర్చలు జరిపి, విద్యాశాఖ నిధులను యితరవాటికి ఖర్చు పెట్టకుండా, జీతాలు ఆలస్యంలేకుండా అందే ఏర్పాటేదో చేసిపోయారు. కాని ఆ ఏర్పాట్లు ఆచరణకు వచ్చుటకుకూడా కొంతకాలం పడుతుందిగదా!

పాపం! ఉదయగిరి, వింజమూరు, కనిగిరి టీచర్లకు నవంబరునుండి జీతాలు రానేలేదు మొత్తుకున్నారాలేదు, మొరపెట్టుకున్నారాలేదు. తిండికి, నిత్యావసరాలకు తమకుటుంబాలనుపడుతున్న బాధ నరకప్రాయంకాగా, వుపాధ్యాయులు కృంగికృశిస్తున్నారు. పండుగలలో ప్రక్కవారంతా పచ్చగావుంటే, దీనపూత్యం దేబిరిస్తు కంటినీరుకారుస్తు కూర్చోవలసి వచ్చింది. ఈ మనోవేదనతో ఉదయగిరి సమితిలో కాబోలు ఒక వుపాధ్యాయుడు పక్షవాతానికి గురియైనాడట. జనవరి 10 తేది జీతాలు చెల్లించి, 20 తేదీ లోగా తనకు తెలియజేయాలని విద్యాశాఖ డైరెక్టరుగారు హుకుం జారీచేశారుకాని, ఏమీ ప్రయోజనం కలుగలేదు. ఆత్మకూరు సమితి పరిస్థితికూడా ఇంతేనట. జిల్లాలో వుండే సమితుల్లో తప్ప, తక్కిన అన్ని జిల్లో పరిస్థితి దారుణంగావుంది.

## బల్లవోలు పథకం

ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్దారెడ్డి అరుమాసాలక్రితం వర్తి పేడుపద్ది, ఇంజనీర్లతో చూచి, వాగ్దానం చేసిపోయిన బల్లవోలు మురిగునీటి పథకం నెల్లూరు, గుంటూరు దశలుదాటి, హైదరాబాదు చీఫ్ ఇంజనీరు కార్యాలయం చేరివున్నదని, పరద నిరోధక పథకాలకు కేంద్రప్రభుత్వం డబ్బు విడుదల చేసినవెంటనే ఈ పథకాన్ని అమలు జరిపించగలమని మంత్రి చెప్పారని శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు వ్రాస్తున్నారు. 80 లక్షల ఈ పథకం అమలు జరిగితే బల్లవోలు, తిక్కవరం ఫిర్కాలు ఎంతగానో లాభపడగలవట.

ఇలాంటి విషయంలో శ్రీనివాసులురెడ్డి కృషి ఎడతెగకుండా సాగుతుంటుంది. అందువల్లే కోట ప్రాంతానికి సంబంధించి వీరు చేపట్టి సాధించని కార్యం వున్నట్లు లేదు

## చినచెరుకూరు వర్థంతి

జనవరి 30 తేది చిన్నచెరుకూరులో గాంధీజీ వర్థంతి జరిగింది. గాంధీజీ కలలను కొంతకుకొంత నెరవేర్చిన గ్రామం చినచెరుకూరు. అలాంటి గాంధేయ గ్రామంలో వారి సంస్మరణ జరగడం సముచితంగానే వుంది. జిల్లా హరిజన సేవాసంఘ కార్యకర్తలు, గ్రామంలోని యితరసంస్థలు కలిసి వర్థంతి జరిపాయి. శ్రీ ఎన్. నాగయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీయుతులు ఏనుగ పట్టాభిరామరెడ్డి, హైస్కూలు హెడ్మాష్టరు సి. జి. కృష్ణరావు, పి. రామమూర్తి ప్రభృతులు వుపన్యసించారు. —ఒ. బి.

— —


# శుభోదయ ఆటోమొబైల్స్

హిందుస్థాన అంబాసిడర్ కార్లకు,

బెడ్‌ఫోర్డు ట్రక్కులు, స్పేర్లకు

సబ్ డీలర్లు ____________

సేల్సు – సర్వీస్ – వర్కుషాపు:

రైల్వేఫీడర్సురోడ్డు, నెల్లూరు.


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)